హైదరాబాద్ వార్త

రెండు వేల అడుగుల త్రివర్ణ పతాకంతో ర్యాలీ

భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సికింద్రాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పెట్ డివిజన్‌లో మాదిగల ఐక్యత జేఏసీతోపాటు మక్తల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చేసిన 2000 అడుగుల (610) మీటర్ల త్రివర్ణ పత్తాక ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. సుమారు 300 మందికి పైగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు. వినూత్న రీతిలో తీసిన త్రిరంగ్ జెండా ర్యాలీ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీనగర్ పోలీస్ స్టేషన్ సిఐ డి రాజు తోపాటు మహంకాళి ట్రాఫిక్ సిఐ ఉపాశంకర్ విచ్చేశారు. భారత్ మాతాకీ జై అంటూ ఆనందంతో మురిసిపోయారు. జాతీయ నాయకులు మహనీయుల వేషదారులతో విద్యార్థులు ఆకర్షణీయంగా నిలిచారు. కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా నాయకులు కృష్ణవేణి టాలెంట్ స్కూల్, శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో ఐక్యత జేఏసీ నాయకులు బండి శాంతి కుమార్, ఏసూరి మహేష్, పుల్లూరి మహేందర్, కొంగరి సతీష్, టైసన్ రాజు, బొడ్డు మహేష్, గవ్వల జగదీష్, వై.గిరి, బట్టు కృష్ణ, కుమ్మరి శంకర్, సుంకపాక వినయ్ కుమార్, సుదర్శన్, పి.చంద్రశేఖర్, టీ.ఏం. సురేష్, మక్తల ఫౌండేషన్ అధ్యక్షుడు జలంధర్‌గౌడ్ పాల్గొన్నారు.

సిటీ కమిషనర్ ఆఫీస్‌లో గణతంత్ర వేడుకలు

పంజగుట్ట, జనవరి26 (ప్రభాతవార్త): హైదరాబాదు సిటీ పోలీసు కమిషనర్ కార్యాలయం, ఐసిసిసి భవనం, బంజారాహిల్స్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పరిమళ హానానూతన్ ఐపిఎస్ జాయింట్ సిపి(అడ్మిషన్) హైదరాబాదు జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలోని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం ప్రజాస్వామిక పద్ధతిలో ప్రజాసేవ చేస్తారని, మన మందరం కలసి కట్టుగా పని చేస్తేనే ప్రజలకు మంచి సేవలందిస్తామని తెలిపారు. పోలీసు కమిషనర్ కార్యాలయ సిబ్బంది అందరికి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. పుష్పారెడ్డి హైదరాబాదు, కె.వెంక టేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్, శ్రీదేవి, విజయభాస్కర్‌రెడ్డి, ఏసీపీ, ఐసీసీసీ, ఎం.సత్యనారాయణ డీఎస్పీ కమ్యూనికేషన్స్, ఉమాకాంత్ జేఏఓ, ట్రాఫిక్ ఈచలాన్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది, కమాండ్ కంట్రోల్ సెంటర్ అధికారులు, కమ్యూనికేషన్,మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ కమిటీ డిమాండ్

ధర్నాచౌక్, జనవరి 26, ప్రభాతవార్త: కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దుచేయాలని సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ కమిటీ నాయకులు డిమాండ్‌చేశారు. ఆదివారం సంయుక్త కిసాన్‌మోర్చా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుల భాగంగా ఆర్‌టీసీ క్రాస్‌రోడ్సు నుండి ఇందిరాపార్కు ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం పశ్యపద్మ అధ్యక్షతన సభ జరిగింది. సభ నుద్దేసించి పశ్యపద్మ మాట్లాడుతూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానం పూర్తిగా రైతాంగాన్ని దెబ్బ తీసిందని ఆరోపించారు. నెలకు 6 కిలోల బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందించాలనే ఆలోచన ఈ కొత్త విధానంలో లేదన్నారు. రైతాంగ ఉద్యమాలను ఖాతరు చేయకుండా, ఉన్న మార్కెట్లను తొలగించి, భారీఎత్తున సేకరించే ధాన్యాన్ని ఆదానీ, అంబానీ చేతులలో ఉంచాలని కేంద్రం కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. తక్షణమే కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని, ఋణమాఫీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసే ఆలోచనలతో కేంద్ర పాలకులు తీసుకువచ్చిన ఈ విధానాన్ని రద్దుచేసేవరకు పోరాడదామని పిలుపునిచ్చారు. కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 8,9 తేదీలలో ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు అందచేస్తూ కొత్త వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయటానికి పార్లమెంటులో చర్చించమని కోరుతామని, మార్చి 5 నుండి 13 వరకు నిరంతర సామూహిక ధర్నాలను నిర్వహిస్తామని, గ్రామస్థాయి వరకు ఉద్యమాన్ని తీసుకువెళ్లి దేశ వ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగించటానికి కృత నిశ్చయంతో రైతాంగం జాతీయ కౌన్సిల్లో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్‌మోర్చా తెలంగాణ కమిటీ నాయకులు భిక్షపతి, రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.కాంతయ్య, కొండల్ కార్మిక సంఘాల నేత శ్రీనివాస్, విస్సా కిరణ్, కన్నెగంటి రవి, ఎస్.వెంకట్‌రెడ్డి, సంధ్య, అనూరాధ, అరుణ, హరిత, నరేంద్రప్రదసాద్, నరసింహులు, శంకర్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సంయుక్త కిసాన్‌మోర్చా తెలంగాణ కమిటీ

పరేడ్‌గ్రౌండ్‌లో వందనం చేస్తున్న పోలీసులు

పరేడ్‌గ్రౌండ్‌లో వందనం చేస్తున్న ఎన్‌సిసి విద్యార్థుల విదన్యాసం

సంబరంగా మువ్వన్నెలతో మురిసిన మహానగరం

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త

మువ్వన్నెల జెండా మురిసింది. దేశభక్తి ఉప్పొంగింది. ఆబాల గోపాలం ఆనంద డోలికల్లో మునిగింది. ఆది వారం గణతంత్ర వేడుకల వేళ వీధి వీధినా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.

నగరంలో గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో పాటు, కాలనీ, బస్తీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద అన్న తేడా లేకుండా జాతీయ జెండాను చేతబూని దేశం విషయంలో అంతా ఒక్కటే అని చాటారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార వాణిజ్య సంస్థల భవనాలు, ప్రధాన రహదారులు, కూడళ్లు విద్యుద్దీపాలతో త్రివర్ణాలు ఆకట్టుకున్నాయి.

యువకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఎగురవేశారు. పరేడ్ గ్రౌండ్‌లో అమర జవాన్ల స్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తది తరులు పాల్గొన్నారు. నెక్లెస్ రోడ్డులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారత మాతకు మహా హారతి వేడుకలు అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు.

ట్యాంక్‌బండ్‌పై ఆటోలో భారతమాత డ్రస్‌లో ఒక చిన్నారి

రైల్వే పోలీసుల విదన్యాసం

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని కోరుతో

బోనాల శ్రీనివాస్ గుప్తా ఆమరణ నిరాహారదీక్ష

గోషామహల్,జనవరి 26ప్రభాతవార్త:

తెలుగు విశ్వ విద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి తాను అమరణ నిరాహార దీక్షాను చేపట్టినట్లు ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అద్యక్షులు బోనాలశ్రీనివాస్‌గుప్త తెలిపారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌలిగూడలోని పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అమరణ నిరాహార ధీక్ష చేపట్టడంతో అన్ని వర్గాల నుండి మద్దతు లభిస్తుందని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బొనాల శ్రీనివాస్‌గుప్త చెప్పారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశ చరిత్రతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెలో అమరవీరుడిగా నిలిచిన మహోన్నత నాయకుడని అని ఆయన పేరు తొలగించడం అంటే ఆ మహనీయుని అవమానించిట్లేనని పబ్బబాలయ్యగుప్త అభిప్రాయపడ్డారు. నాంపల్లిలోని తెలుగు వర్సిటి యూనివర్సిటికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరు ఎందుకు తొలగించారని ఆయన ప్రశ్నించారు.

మేధావులు, కళాకారులు, కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వవిద్యార్థుల నుంచి తనకు సంపూర్ణ మద్దతు వస్తుందని బోనాలశ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు.అసలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలుగు వర్సిటికి పొట్టి శ్రీరాములు పెట్టాలని డిమాండ్ చేశారు.

ట్రాఫిక్‌లో చిక్కుకొని.. కుయ్ కుయ్

నగర ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్న ఎమర్జెన్సీ వెహికల్.. 108, ఇతర అంబులెన్స్‌లకు దొరకని దారి.. బాధితులను ఆస్పత్రులకు తరలించడంలో జాప్యం

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త

బోడుప్పల్‌కు చెందిన ఒక గర్భిణి గురువారం మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో బంధువులు 108 అంబులెన్స్‌లో తీసుకొని ఆస్పత్రికి బయలుదేరారు. అప్పటికే రోడ్లపై భారీగా ట్రాఫిక్ రద్దీ ఉండటంతో వాహనాల వేగం నెమ్మదించింది. వాస్తవానికి 15 నిమిషాల్లో ఆస్పత్రికి చేరుకోవాల్సిన వాహనం అరగంటకు పైగా ట్రాఫిక్‌లోనే చిక్కుకుంది. అప్పటికే నొప్పులతో బాధపడుతున్న గర్భిణి అంబులెన్స్‌లోనే బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను ఆస్పత్రిలో చేర్పించారు. ఇలా ఒక్క గర్భిణినే కాదు..108, ఇతర అంబులెన్స్‌లలో వైద్యం కోసం ఆస్పత్రులకు వెళ్తున్న బాధితులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. నగరంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దినే ఇందుకు కారణమవుతోంది. ఓఆర్ఆర్ సహా శివారు జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ బాధితులను అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రులకు చేర్చే క్రమంలో అంబులెన్స్‌లకు ట్రాఫిక్ అడ్డంకిగా మారింది. అంబులెన్స్‌లు సకాలంలో ఆస్పత్రులకు చేరుకోకపోవడంతో గర్భిణులు ఆయా వాహనాల్లోనే ప్రసవిస్తుండగా.. అనారోగ్య బాధితులు మృత్యువాత పడుతున్నారు. నగరంలో రోడ్లపై ట్రాఫిక్‌తోపాటు గుంతలు కూడా కారణం కనిపిస్తోంది. ఫలితంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పీక్ అవర్స్‌గా పేర్కొనే ఉదయం 8 గంటల నుంచి 11.30 గంటల వరకు..మధ్యాహ్నం 12.30గంటల నుంచి 2 గంటలవరకు.. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ సమయంలో నగరంలోకి వచ్చే అంబులెన్స్‌లు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయి. సకాలంలో ఆస్పత్రికి చేరుకోకపోవడంతో పరిస్థితి విషమించి బాధితుల ప్రాణాల మీదకు వస్తోంది. వైద్య పరిభాషలో ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పేర్కొంటారు. క్షతగాత్రులను ఈ సమయంలోపు ఆస్పత్రులకు తరలిస్తే వారు ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. కానీ తరలింపులో జరుగుతున్న జాప్యంతో మరణాలు సంభవిస్తున్నాయి.

మేడిపల్లి నుండి ఉప్పల్ చౌరస్తా, అంబర్‌పేట నుండి గోల్నాక, ముషరంబాగ్ నుండి అంబర్‌పేట, గోల్నాక ప్రాంతాల్లో రోడ్డు దెబ్బతినడంతో పాటు నగరంలో వాహనాల రద్దీ కూడా ఎక్కువగా ఉంటోంది.వరంగల్ జాతీయ రహదరిలోని మేడిపల్లి, బొడుప్పల్,ఉప్పల్ వరకు, అంబర్‌పేట శ్రీరమణ థియేటర్ చౌరస్తా నుండి అంబర్‌పేట చేనెంబర్, గోల్నాక తదితర పలు రహదారుల్లో రోడ్డు ఆధ్వాన్నంగా ఉన్నాయి. ఇక ఫీవర్ ఆస్పత్రి చౌరస్తా, ఉప్పల్ చౌరస్తా, పంజాగుట్ట, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, కోఠి, సికింద్రాబాద్, ప్యారడైజ్, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ రోడ్డు, హిమాయత్‌నగర్, లిబర్టీ, మెహిదీపట్నం, గచ్చిబౌలి, మాదాపూర్, జూబ్లిహిల్స్ చెక్‌పోస్టు తదితర ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో వాహనాలన్నీ ఒకేసారి రోడ్లపైకి వస్తుండడంతో ఈప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్ అవుతోంది. అంతేకాకుండా అత్యవసరపరిస్థితుల్లో అంబులెన్స్‌లకు దారి ఇవ్వాలనే సామాజిక స్పృహ చాలా మంది వాహనదారుల్లో ఇప్పటికీ కొంత లేకపోవడంతోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఫలితంగా 15 నిమిషాల్లో ఆస్పత్రికి చేరుకోవాల్సిన అంబులెన్స్‌లు 30 నిమిషాలకు పైగా రోడ్లపైనే నిలిచిపోతున్నాయి.

గ్రేటర్ పరిధిలోని ఏడు జిల్లాల పరిధిలో దాదాపు 7,200 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. సుమారు 150 కిలోమీటర్ల పొడవైన ఔటర్‌రింగ్ రోడ్డుతో పాటు పలు రాష్ట్రీయ జాతీయ రహదారులు దీనికి అనుకొని ఉన్నాయి. ఈ రహదారులపై ఏటా రెండు వేలకుపైగా జరిగే రోడ్డు ప్రమాదాల్లో 200-300 మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నారు. అనేక మంది వికలాంగులుగా మారుతున్నారు. ప్రధాన నగరంలో ప్రతి 5 కిలోమీటర్లకు ఒక 108 అంబులెన్స్ ఉండగా.. అదే శివార్లలో ప్రతి 25-30 కిలో మీటర్లకు ఒకటి ఉంది. ఔటర్‌పై ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్ ఘటనాస్థలికి చేరుకోవాలంటే కనీసం గంటకు పైగా పడుతోంది. ఘటనా స్థలానికి చేరుకున్న తర్వాత క్షతగాత్రులను ఉస్మానియా, నిమ్స్, గాంధీ ఆస్పత్రులకు తరలించడానికి మరో గంటకుపైగా పడుతోంది. ఇలా ఔటర్ నుంచి ఆస్పత్రులకు బాధితులను తరలించడంలో తీవ్ర జాప్యంజరుగుతోంది. వరంగల్, జనగాం, నల్లగొండ, మహబూబ్‌నగర్,మెదక్ జిల్లాల నుంచి వచ్చే ఇతర అంబులెన్స్‌లకు సిటీలో ఇబ్బందులు తప్పడంలేదు. ప్రయాణ దూరానికి రోడ్లపై నిలిచిపోయిన ట్రాఫిక్ తోడవుతుండటంతో అంబులెన్స్‌లు సకాలంలో ఆస్పత్రులకు చేరుకోవడం లేదు. అత్యవసర సమయాల్లో క్షతగాత్రుల ప్రాణాలు కాపాడే 108 వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ ప్రభావం పడుతోంది. సంఘటన స్థలం నుంచి ఆసుపత్రులకు చేర్చి.. అక్కడ నుంచి తిరిగి మరో స్పాట్‌కు వెళ్లే సైకిల్ టైం ఏటా నగరంలో పెరుగుతోంది. తొలినాళ్లలో ఇది అతి తక్కువగా ఉంటే.. ప్రస్తుతం గంటన్నర దాటుతోంది. అంతేకాక 108కి ఫోన్ చేసిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకునే సమయం(రెస్పాన్స్ టైం) సరాసరి 12.23 నిమిషాల వరకు ఉంది. ప్రధాన నగరంలో కొంత తక్కువగా ఉన్నప్పటికీ రద్దీ ఏరియాల్లో సరాసరి కంటే ఇంకా ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ రెస్పాన్స్ సమయం 9.23 నిమిషాలు అని చెబుతున్నప్పటికీ అంతకంటే ఎక్కువే పడుతోంది.

కొండాపూర్ మాదాపూర్ ఏరియాల్లో రెస్పాన్స్ సమయం.. క్షేత్రస్థాయికి చేరుకునే టైంకి మధ్య రెండింతల తేడా ఉంటోంది. కొన్నిసార్లు 30-45 నిమిషాల సమయం పడుతోంది.

ఉప్పల్ పిస్తా హౌజ్‌లో అగ్ని ప్రమాదం..!

షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు : కస్టమర్ల పరుగులు

ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త :

ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న ఫిస్తా హౌజ్‌లో ఆదివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో రెస్టారెంట్‌లో ఉన్న వినియోగదారులు ఉరుకులు, పరుగులు పెట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న ఫిస్తా హౌజ్‌లో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వంట గది చిమ్నిలో మంటలు చెలరేగి భారీగా పొగలు వ్యాపించాయి. దీంతో స్థానికులు గమనించి హోటల్ నిర్వహకులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. దీంతో వారు అక్కడకు చేరుకుని వంట గదిలోని చిమ్ని పరిశీలించారు. చిమ్ని నుంచి మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించడంతో కలకలం రేగింది. వెంటనే ట్రాఫిక్ సిఐ లక్ష్మీమాధవి సంఘటనా స్థలానికి చేరుకుని వినియోగదారులను అప్రమత్తం చేశారు. కస్టమర్లను బయటికి పంపించి హోటల్ నిర్వహకులతో కలిసి మంటలు అర్పివేశారు. హోటల్‌లో సరైన అగ్నిమాపక రక్షణ పరికరాలు లేకపోవడం గమన్వార్. అతికష్టం మీద అగ్నిమాపకశాఖ అధికారులు మొదటి అంతస్తుకు చేరుకుని మంటలు అదుపులోకి తీసుకుని వచ్చారు.

పిస్తా హౌజ్‌లో నిబంధనలు బేఖాతర్ :

ఉప్పల్ పిస్తా హౌజ్‌లో సరైన నిబంధనలు పాటించకుండా హోటల్ నిర్వహిస్తున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. హోటల్ నిర్మాణ సమయంలో నిబంధనలు పాటించడం లేదని, కనీసం ఫైర్ ఇంజన్ వెళ్లేందుకు కూడా స్థలం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అగ్నిమాపకశాఖ అధికారులు అవినీతికి పాల్పడి నిబంధనలు పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై అగ్నిమాపకశాఖ అధికారి శ్రీధర్‌ను వివరణ కోరగా పిస్తా హౌజ్ యజమాన్యంకు నోటీసు ఇస్తామని, అనంతరం తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా అగ్నిప్రమాదం సంబంధించి మూడు గంటలు కూడా పూర్తికాక ముందే తిరిగి యధావిధిగా రెస్తారెంట్‌ను నడిపించడం గమన్వార్. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత విచారణ చేయాల్సిన మున్సిపల్, పోలీసులు దీని గురించి పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయి.

అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి తదితరులు

జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

ముషీరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: ముషీరాబాద్ చౌరస్తాలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు.

టీడీపీ కార్యాలయంలో: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని టీడీపీకార్యాలయంలో జాతీయ పతాకాన్ని సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పెద్దోజు రవీందర్‌చారి, శ్యాంసుందర్, ఝాన్సీ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రంగారెడ్డిజిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ముషీరాబాద్‌జోన్ దోమలగూడ డివిజన్‌కమిటీ ఆధ్వర్యంలో మైసమ్మ బండబస్తీలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యాదర్శి ఎం.డి. జావిద్, బస్తీ అధ్యక్షులు కృష్ణ, డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం వాడవాడల 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జాతీయ పథాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకున్నారు.

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో..

జాతీయ జెండాను ఆవిష్కరించిన మేయర్

నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, కమీషనర్ సాబేర్‌అలి, ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

తెలుగు విశ్వవిద్యాలయంలో...

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాడవాడలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానంద రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు.

అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

జీడిమెట్లలో...

జీడిమెట్ల, జనవరి 26, ప్రభాతవార్త : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ.వంశీకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమూనికి టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ దీప్తిరెడ్డి స్వాగతం పలికారు. టీవీఆర్ సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్‌నగర్, టీవీఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీలో ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ మోడల్ హై స్కూల్‌కి మారుతీ ప్రేమ్ సాగర్ ముఖ్య అతిథులుగా, ఎస్ఆర్ నాయక్ నగర్ సత్యవాణి విద్యా నికేతన్ స్కూల్‌కి ఎస్ఐ సత్యనారాయణ ముఖ్యఅతులుగా పాల్గొని జండా ఎగరవేశారు. విద్యార్థిని విద్యార్థులు దేశభక్తితో స్వతంత్ర సమరయోధులను తలపిస్తూ సంస్కృతిక నృత్య ప్రదర్శనలు హిమాలయ పర్వతాలను తలపించే పిరమిడ్స్ చేస్తూ వాటిపై జెండాను నిలిపి దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ సత్యవాణి పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్ డివిజన్‌లో...

జీడిమెట్ల, జనవరి 26, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవం పుర స్కరించుకొని సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధకాలనీలలో, పాఠశాల లో జాతీయ జెండాను కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కార్పొరేటర్ తనయుడు సోమశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ, విజయ్ కుమార్, తిరుపతి, ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ అధ్యక్షులు జహంగీర్, రాజు గౌడ్, స్థానిక పార్టీ నాయకులు, వివిధ కాలనీ కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో...

నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఎగరవేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద, 11వ డివిజన్ మెయిన్ రోడ్ ఆలివ్ స్వీట్‌షాప్, కొలన్ తులసిరెడ్డి కాలనీ పార్కు, 12వ డివిజన్ వాటర్ ట్యాంక్, 14వ డివిజన్ బాలాజీ నగర్ వినాయక వినాయక మండపం వద్ద, 13వ డివిజన్ పోచమ్మ టెంపుల్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద, 29 డివిజన్ బండారి లేఔట్ ఆటో స్టాండ్, 30వ డివిజన్ జర్నలిస్ట్ కాలనీ వద్ద, 191 ఎన్.టి.ఆర్ కాలనీ, 31,32,33వ డివిజన్ మదర్ తెరిసా, ఆటో స్టాండ్ ఇందిరన్న కాలనీలలో త్రివర్ణ పతాకం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని భారీ ముప్పన్నెల పతాకాన్ని పట్టుకొని ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యూత్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం కొంపల్లి కార్యాలయంలో...

కొంపల్లి, జనవరి 26, ప్రభాతవార్త : జాతీయ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉదయం. 815 గంటలకు పురపాలక సంఘం కొంపల్లి కార్యాలయము ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించడం జరిగింది. తదుపరి దూలపల్లి వార్డ్ కార్యాలయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె .శ్రీహరి, వైస్ చైర్‌పర్సన్ రాత్లవాత్ గంగయ్య నాయక్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, సన్న కవిత శ్రీశైలం యాదవ్, డిప్యూటీ ఇంజనీర్ ఆర్. నరేష్, మున్సిపల్ మేనేజర్ యస్. వెంకటేశం కార్యాలయ అధికారులు, మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ పతకానికి వందనం చేస్తున్న శ్రీశైలంయాదవ్ తదితరులు

గౌడ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త

గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాబోయే రోజులలో గౌడ సామాజిక వర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. గౌడ వృత్తి చేసే వారందరికీ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాకమయ్య రక్షణ కవచం (సేఫ్టీ కిట్స్) ఇస్తున్నామని వృత్తి ఆధునీకరణతో పాటు గౌడ కుల ఆత్మగౌరవ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ట్యాంకు బండ్ మీద పెడతామని, త్వరలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జిల్లాగా నామకరణం చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలు అన్ని అమలు చేస్తున్నామని మిగిలిన వాటినీ అమలు చేస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా చేసి ఎన్నికల్లో బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం ఉండేలా చూస్తామని పేర్కొన్నారు. మాది ప్రజా ప్రభుత్వం, ప్రజాపాలన తెలంగాణలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, అయిల వెంకన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దుర్గా గౌడ్, మూల వెంకటేశ్వర్లుగౌడ్, బిక్కు బుచ్చయ్యగౌడ్, కొనపురం ఆంజనేయులుగౌడ్, వట్టికుటి రామారావుగౌడ్, గుర్రం దేవేందర్ గౌడ్, శేఖర్‌గౌడ్, రాజాగౌడ్, పుదారి రాజుగౌడ్, రంగన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, సమ్మయ్య గౌడ్, నారాయణ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరగౌడ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్



పద్మారావుగౌడ్‌ను పరామర్శిస్తున్న మర్రి శశీధర్‌రెడ్డి తదితరులు

పద్మారావుగౌడ్‌ను పరామర్శించిన మర్రి శశీధర్‌రెడ్డి

సికింద్రాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : ఇటీవల గుండె పోటుకు చికిత్స పొంది కోలుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను ఆదివారం మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు కలుసుకొని పరామర్శించారు. భాజపా సీనియర్ నేత, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, నేతలు మర్రి పురురవ రెడ్డి, నర్సింగ్ రావు, దయానంద్, ఈశ్వర్ తదితరులు పద్మారావు గౌడ్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మున్సిపల్ పాలకవర్గానికి వీడ్కోలు సమావేశం

మేయర్‌ను సన్మానించిన సభ్యులు

నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాబేర్‌అలి, అధికారులు మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డిని, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్‌ని, కార్పొరేటర్లను, కో ఆప్షన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేశామన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో భాగస్వామ్యులైన డిప్యూటీ మేయర్, కమిషనర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ అందరి సమన్వయంతోనే ఇది సాధ్యమైందని, మాకు మొదటి నుండి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాకు ప్రజాప్రతినిధులుగా అవకాశాన్ని కల్పించిన కార్పొరేషన్ ప్రజలకు ఎల్లపుడూ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలలో ఉంటూ ఎప్పటికప్పుడు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు కమిషనర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు ,ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

'స్వప్నల ప్రేమికుడు' పుస్తకం ఆవిష్కరణ

సైఫాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా స్మృతిలో యువ కవులు రాసిన కవితల సంకలనం 'స్వప్నల ప్రేమికుడు' పుస్తకావిష్కరణ ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సభలో ప్రముఖ సాహిత్య విమర్శకుడు ఎ.కె. ప్రభాకర్, కథా రచయిత్రి తాయమ్మ కరుణ, వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిబాబా మన మధ్యలేక పోయినప్పటికి యువ కవులు అద్భుతంగా కవితలను రాశారని కొనియాడారు. తొలుత ఈ పుస్తకాన్ని సాయిబాబా సోదరుడు రాందేవ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు లావణ్య, చరణ్, రాముఉ, అమృత రాజు, హోథిరామ్ తదితరులు పాల్గొన్నారు.

స్వప్నల ప్రేమికుడు పుస్తకాని ్న అవిష్కరిస్తున్న ప్రముఖుల

క్లబ్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ సీవీ ఆనంద్

ఘనంగా డెక్కన్ క్లబ్ 125వ ఆవిర్భావ వేడుకలు

కంటోన్మెంట్, జనవరి 26 ప్రభాతవార్త : హారేడుపల్లి డెక్కన్ క్లబ్ 125వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. డెక్కన్ క్లబ్ ప్రతినిధులు, మెంబర్స్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ పాల్గొన్నారు. కలిసి మెలిసి వేడుకల్లో పాల్గొన్న క్లబ్ మెంబర్స్‌కి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆటపాటలతో సందడిచేశారు.కార్యక్రమంలో డెక్కన్ క్లబ్ అధ్యక్షులు స్వరూప్, ఉపాధ్యక్షులు ముఖేష్, కార్యదర్శి ఎంఎస్ శ్యామ్, కోశాధికారి వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సిహెచ్ చింతపండు మల్లేష్, సప్తగిరి, కుమారస్వామి, నరసయ్య, అనురాధ, మోహన్ బాబు, శ్రీరామ్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివద్ధే లక్ష్యం : మేయర్

సెంట్రల్ రిసోర్స్ పార్క్ షెడ్డును ప్రారంభించిన మేయర్

నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివద్ధే లక్ష్యమని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం 20,21వ డివిజన్ల పరిధి డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్ళ వద్ద నిర్మించిన డి.ఆర్.సీ.సీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) సెంట్రల్ రిసోర్స్ పార్క్ (సీపీఆర్) షెడ్డును మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ సాబేర్ అలి, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాట ఇస్తే వెనక్కి తగ్గదు: లక్పతి యాదగిరిగౌడ్

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని పిసిసికార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్ అన్నారు. ఆదివారం ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో నల్లకుంట డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ జ్యోతి యాదగిరిగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొలుపునూరి కృష్ణగౌడ్ తదితరులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ వెనక్కి తగ్గదని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరూపిస్తోందన్నారు.భారతదేశానికి నేడు అత్యంత పవిత్రమైన రోజు అని, దేశ రాజ్యాంగాన్ని ఆమోదింప చేసుకున్నరోజు అని గుర్తు చేశారు.

ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో జెండాకు వందనం చేస్తున్న లక్పతి యాదగిరిగౌడ్, చిత్రంలో జ్యోతి, కృష్ణగౌడ్ తదితరులు

రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాటించాలి

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని డిఆర్‌టి కోల్‌కతా చైర్‌పర్సన్, జస్టిస్ అనీల్‌కుమార్ శ్రీవాస్తవ అన్నారు. 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా హైదరాబాద్ డిఆర్టీ (డిఆర్‌టి డెట్స్ రికవరీ ట్రిబ్యునల్) ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. రాజ్యాంగాన్ని పక్కాగా పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జస్టిస్ అనీల్‌కుమార్ శ్రీవాస్తవ చెపుతూ రాజ్యాంగంలోని విలువల కోసం లాయర్లు కృషి చేయాలని తెలిపారు. పెండింగ్ కేసులను పరిష్కరించడంలో న్యాయవాదుల సహాయ సహకారాలు ఎంతోఅవసరం అని తెలిపారు. యువలాయర్లు సీనియర్ న్యాయవాదులను ఆదర్శంగా తీసుకోవాలని జస్టిస్ శ్రీవాస్తవ తెలిపారు. అనంతరం డిఆర్టీ1, డీఆర్టీ2 ప్రిసైడింగ్ అధికారులు, గుమ్మడి గోపీచంద్, రామేశ్వర్ గంగారామ్ కోశే, అసోసియేషన్ ప్రెసిడెంట్ జికె దేశ పాండే, జనరల్ సెక్రటరీ డి.రాఘవులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిఆర్టీ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు పతకాలను అందజేశారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులను డిఆర్టీ కోల్‌కతా చైర్‌పర్సన్ జస్టిస్ అనీల్ కుమార్ శ్రీవాస్తవ, డిఆర్టీ1, డీఆర్టీ2 ప్రిసైడింగ్ అధికారులు, అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా తెలంగాణ ఎన్‌సిసి నేవల్ యునిట్ కేడెట్స్ నిర్వహించిన పెరేడ్ పలువురిని ఆకట్టుకుంది.

డిఆర్‌టి కోల్‌కతా చైర్‌పర్సన్, జస్టిస్ అనీల్ కుమార్ శ్రీవాస్తవ

డిఆర్టీబార్ అసోసియేషన్‌లో న్యాయవాదిని సత్కరిస్తున్న కోల్‌కత్తా డిఆర్టీ చైర్‌పర్సన్ శ్రీవాస్తవ

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 26, ప్రభాతవార్త : బ్రిటీష్ బానిస సంకెళ్లను తెంపి.. భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించిన కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన రాజ్యాంగం అమలైన దినోత్సవాన్ని సంబరంగా చేసుకుందామని, దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిపిన గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా చేసుకుందామని కూకట్‌పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఆదివారం మూసాపేట్ గూడ్స్ రోడ్ దగ్గర గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీను తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ...

సికింద్రాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నామాలగుండు చౌరస్తా వద్ద చిలకలగూడ డివిజన్ ఏసీపీ జయపాల్‌రెడ్డి చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో నామాలగుండు హనుమాన్ టెంపుల్ చైర్మన్ డి.చందర్, ప్రశాంత్‌కుమార్, రాజేష్, రమేష్, విజయ్‌కుమార్, వెంకటేష్, శ్రీనివాస్, సాయినాథ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నగర్‌లో...

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మేకల కీర్తిహర్షకిరణ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌నగర్‌లో బీజేపీ నాయకులు, కాలనీవాసులు, చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, శ్యాంసుందర్, నరేష్, రాజు, హన్మాంతు ముదిరాజ్ , సాయి యాదవ్, సతీష్, రాము, నగేష్, సంపత్, శ్రీనివాస్, అర్వింద్, సురేష్, సత్యనారాయణ, రాజకుమార్, నాగరాజు, ప్రతాప్, రాకేష్, దేవేందర్, క్రాంతి, మహేష్, శోభరాణి, నాగారాణి, భాగ్యమ్మ, యాదమ్మ, సరిత, మమత, కావ్య, సుమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్‌లో...

డివిజన్‌లోని జబ్బార్ కాంప్లెక్స్, గాంధీ ఆస్పత్రి ఎదురుగా నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ప్రేమ్ కుమార్, అరుణ్, కుమార్ యాదవ్, ఫహీం, లడ్డు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు

నిజాంపేట్, జనవరి 26, ప్రభాతవార్త : తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై.. తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై.. ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మంద కృష్ణ మాదిగ. ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణమాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు. ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని, నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇది మాదిగలకు, అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టమని తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి : ఆస్కానీ మారుతిసాగర్

జీడిమెట్ల, జనవరి 26, ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర నాయకులు ఆస్కానీ మారుతి సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివి తను ఎంచుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు ఆస్కానీ మారుతి సాగర్ సూచించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎస్సార్ నాయక్ నగర్ టివిఆర్ మోడల్ స్కూల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంశి రెడ్డి ఎస్ఐ సత్యనారాయణతో కలిసి జెండా ఆవిష్కరించారు.

రాజ్యాంగంలో హక్కులు పొందుపరచబడ్డాయి

జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్.బాల్‌రాజ్

సైఫాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ ఎదుట ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజా స్వామ్య దేశాలలో మన దేశం ఒకటగా, దేశ పౌరులకు రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, రక్షణ కలిగియున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేమ్‌పావని, కార్యదర్శులు నండూరి కరుణకుమారి, మారగోని ప్రవీణ్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

68వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు

వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు

జెండాను ఆవిష్కరిస్తున్న కేశేనేని ఉపేందర్‌రెడ్డి తదితరులు

జాతీయ పతాకానికి వందనంచేస్తున్న ఎమ్మెల్యే కాలేరు

గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో...

రామానంద తీర్థలో....

బేగంపేట డివిజన్‌లో ఎమ్మెల్యే తలసాని....

ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి...

మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద అసదుద్దీన్ ఒవైసీ...

కంటోన్మెంట్‌లో బోర్డు మెంబర్ రామకృష్ణ...

5వ వార్డులో జెండాను ఎగరవేస్తున్న కొత్త సంజీవరెడ్డి

నగర గ్రంథాలయ సంస్థలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

చిక్కడపల్లి, జనవరి 26 ప్రభాతవార్త: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అశోక్‌నగర్ కేంద్ర గ్రంథాలయ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ కేశేనేని ఉపేందర్‌రెడ్డి జెండా ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పి.పద్మజ, తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థ యూనియన్ అధ్యక్షులు శాగంటి అయోధ్య, సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్ గ్రంథపాలకురాలు చంద్రకళ, గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల యూనియన్ అధ్యక్షులు కొక్కుల దేవేందర్, సంస్థ కార్యాలయ సిబ్బంది,లైబ్రరీ ఉద్యోగులు,విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో...

గాంధీనగర్ డివిజన్ సహారా బేకరీ ఎదురుగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ముఠా నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే శ్రీ ముఠా గోపాల్ పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జై సింహా, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రాకేశ్‌కుమార్, శ్రీకాంత, ప్రభాకర్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా,ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ,నవీన్ యాదవ్, ఎస్వీ ప్రేమ్, సంతోష్, సిహెచ్ వంశీ, వెంకటేష్, ఎండి గౌస్, సుధాకర్, దేవయ్య,యాదగిరి,సాయి చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య పార్కులో...

చిక్కడపల్లి, జనవరి 26 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పి.వి. నిరంజన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వి.కల్యాణ్‌నాయక్, సీనియర్ సలహాదారు ఎ.వెంకటకృష్ణారావు(బబ్లూ), పూర్వ అంతర్జాతీయ అధ్యక్షుడు నాగభూషణం, ప్రాంతీయ కోఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, రీజనల్ చైర్మన్ ఎస్.మురళీకృష్ణ, డిస్ట్రిక్ సెక్రటరీ శైలజామోహన్, వాకర్స్ నిమ్మల రాజశేఖర్, డాక్టర్ సునీల్‌కుమార్, రాజ్‌కుమార్, మురళీకృష్ణ, బాగన్న, ప్రశాంత్, నర్సింహా, రాములు, నారాయణ, జాలీవాకర్ కృష్ణ పాల్గొన్నారు.

చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో...

చిక్కడపల్లి జనవరి 26 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏసీపీ ఎల్.రమేశ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు సిహెచ్.నాగరాజు, పి.అభిలాష్, మౌనిక పాల్గొన్నారు.

కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో...

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో కార్మికుల సంక్షే మానికి పెద్దపీట వేస్తున్నామని కార్మికశాఖ కమిషనర్ సంజీవ్‌కుమార్ అన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆదివారం ఆర్టీసి క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్, సంయుక్త కమిషనర్‌లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, జి.సునీత, డిసిఎల్‌లు శ్యామ్‌సుందర్ జాజు, శ్రీనివాస్‌గౌడ్, ప్రమోద్‌రెడ్డి, నీలమ్మ, రాజేంద్రప్రసాద్, చంద్రశేఖర్‌గౌడ్, అసిస్టెంట్ కమిషనర్‌లు జసన్, వెంకటరెడ్డి, లేబర్ ఆఫీసర్ టి.శిరీష తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో...

చిక్కడపల్లి, జనవరి 26 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీనగర్ డివిజన్ లోని "కార్పొరేటర్ కార్యాలయం" వద్ద స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ "జాతీయ జెండాను" ఎగుర వేశారు. అనంతరం డివిజన్ లోని జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,ఎస్ ఆర్ టి, సబర్మతి నగర్ బస్తి,నేతాజీ నగర్ బస్తీ, ఖిది రెడ్డి సర్కిల్, టి ఆర్ టి మెయిన్ రోడ్, పి అండ్ టి కాలనీ,సంజీవయ్య నగర్ బస్తీ, ఐ బి ఫ్లాట్స్, గోల్కొండ క్రాస్ రోడ్స్,తో పాటు బస్తీలు, కాలనీలు మరియు పలు అపార్ట్మెంట్ లలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి డివిజన్ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ,డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు రత్నసాయి చంద్, శ్రీకాంత్,దామోదర్,ఆకుల సురేందర్,సత్తి రెడ్డి,మహమూద్,ప్రకాష్ యాదవ్,పాల శ్రీనివాస్,శివ కుమార్,శ్రీనివాస్,లక్ష్మణ్ యాదవ్, నర్సింహా, సాయి కుమార్, ఆనంద్‌రావు, హన్మంతు,డి.కుమార్, భారత్, సత్యేంధర్, కుమార్,యాదగిరి,మంగమ్మ, సంయుక్తా రాణి,పూర్ణ,కృష్ణ వేణి, గోపి, సాయి కృష్ణ యాదవ్, సంతోష్,మైకేల్,రఘు యాదవ్, సాయి తరుణ్,సతీష్,డేవిడ్,హర్ష, తదితరులు పాల్గొన్నారు.

అడిక్‌మెట్ డివిజన్‌లో...

చిక్కడపల్లి, జనవరి 26ప్రభాతవార్త: అడిక్‌మెట్ డివిజన్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం డివిజన్‌బిజెపి అధ్యక్షుడు పి. సాయికృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో బిజెపి నేతలు దర్గా నర్సింగరావు, శేషసాయి,సాదుచందర్, కిషోర్, శేఖర్ మణికంఠ, విన్ను ముదిరాజ్, మధుసూదన్, శోభఠాకూర్, మహావీర్, బాలరాజ్, పవనరెడ్డి, చంద్రయ్య,ఓంప్రకాష్, కౌండిన్యప్రసాద్, నర్సింగ్, విశ్వనాథశాస్త్రి పాల్గొన్నారు.

చిక్కడపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో...

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం అశోక్‌నగర్‌లోని చిక్కడపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ మల్లికార్జున్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి(సీనియర్ అసిస్టెంట్) తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట విమానాశ్రయంలో...

బేగంపేట జనవరి 26, ప్రభాతవార్త : బేగంపేట విమానాశ్రయంలో 76వ రిపబ్లిక్ డే సందర్భంగా ఎయిర్‌పోర్ట్ డైరక్టర్ వరదు వి రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిబ్బందిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

బహదూర్‌పుర నియోజకవర్గంలో...

చార్మినార్, జనవరి 26 ప్రభాతవార్త : బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలోని దూద్‌బౌలి,కిషన్‌బాగ్ ప్రాంతాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పులిపాటి రాజేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులిపాటి రాజేష్ కుమార్, భానుచందర్‌యాదవ్,నజీర్‌ఖాన్, అలీషాన్,మహ్మద్‌ఇక్బాల్, జబ్బార్, అబేద్‌అలీ, మక్బూల్,శ్రీకాంత్,రామకృష్ణ,సుమంత్, షరీఫ్ పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో...

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 26 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదన్, మైలార్‌దేవ్‌పల్లి, లక్ష్మీగూడతో పాటు పలు ప్రాంతాలలో ఆదివారం ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కాగా దేవీసింగ్ ఇంజనీరు వర్క్స్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్‌వీర్ ఠాకూర్,రాజ్‌పూత్ సంఘం అధ్యక్షులు నర్సింగ్‌దాస్,కమారవ్‌జీ సింగ్,ఆత్మరామ్ రాజలు పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ కళాశాలలో...

చిక్కడపల్లి, జనవరి 26 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఆదివారం జాతీయ పతాకాన్ని కళాశాల జాయింట్ సెక్రెటరీ రమణ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విష్ణుప్రియ, ప్రిన్సిపాల్స్, బోధన బోధనేతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ గడ్డం వెంకట్ స్వామిగారి దూరదృష్టి సేవలను స్మరించుకుంటూ కారక్రమాన్ని నిర్వహించారు.

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో...

చిక్కడపల్లి, జనవరి 26 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ కాంగ్రెస్ నేత గడ్డంరాజేశ్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు చిక్కడ పల్లి శ్రీత్యాగరాయ గానసభలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ, రాజు, భాస్కర్‌రెడ్డి, హఫీజ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్, జనవరి 26 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది మహనీయులు ప్రాణాలను త్యాగం చేశారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్, వెస్ట్ మారేడ్‌పల్లి, రసూల్‌పురా అన్నా నగర్, బృప్ బాండ్ కాలనీ, బొల్లారం, బోయిన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత చిత్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండానుఎమ్మెల్యే శ్రీగణేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రౌతు రాజయ్య, ఆర్.డినాగేశ్ యాదవ్, తాటికాయల యేసు రత్నం, డి.బాబురావ్, పరశరామ్ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి చౌరస్తాలో...

కంటోన్మెంట్,జనవరి 26 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయజెండాను మేడ్చెల్ ఎమ్మెల్యే సి.హెచ్.మల్లా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు అశోక్, విజయ్, శ్రీధర్, ఆసీన్, శ్రీనివాస్, నర్సింగరావ్, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో...

కంటోన్మెంట్, జనవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 2,5,6 వార్డులలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఎగరవేసిన కొత్త సంజీవరెడ్డి

కంటోన్మెంట్ మహేంద్రహిల్స్ రవి కాలనీ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆర్టీసి మాజీ చైర్మన్,రవి కాలనీ కో-ఆపరేటీవ్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు కొత్త సంజీవరెడ్డి ఆవిష్కరించారు.

2వ వార్డులో ముప్పిడి గోపాల్...

కంటోన్మెంట్,జనవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 2వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్ ముప్పిడి గోపాల్ ఆవిష్కరించారు.

అడ్డగుట్టలో...

కంటోన్మెంట్,జనవరి 26 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు నక్క మధు, లింగాని శ్రీనివాస్, మల్లేశ్, పెండెం మనోహర్ పాల్గొన్నారు.

మోండా డివిజన్‌లో...

మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రశాంత్, జితేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్ నియోజకవర్గంలో...

గోషామహల్, జనవరి 26 ప్రభాతవార్త: భారత గణ తంత్రదినోత్సవ వేడుకలను గోషామహల్ నియోజకవర్గం లోని పలు వాడవాడలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. గోషామహల్ నియోజక వర్గంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛందసంస్థలు, కులసంఘాల వద్ద ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

అంబర్‌పేటలో...

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : మహానగరం ముప్పన్నెలతో మురిసింది.దేశభక్తి ఉప్పొంగింది.ఆదివారం సాతంత్ర్య వేడుకల వేళ వీధివీధినా త్రివర్ణ పతాకం రెప రెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతోపాటు, కాలనీ, బస్తీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడు కలు ఘనంగా జరిగాయి. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నల్లకుంట, కాచిగూడ, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట డివిజన్లలో జెండా ఆవిష్కరణలు చేశారు.అలాగే కార్పొరేటర్లు వై.అమృత, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, విజయకుమార్‌గౌడ్, కన్నె ఉమారమేష్‌యాదవ్‌లు వారి వారి డివిజన్లలో పర్య టిస్తూ జెండా ఆవిష్కరణలు చేశారు.

గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో...

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : హైదరాబాద్ గంబీరావుపేట్ బ్రాంచ్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆది వారం అంబర్‌పేట, ఆలీకేఫ్ వద్ద నూతన అధ్యక్షుడు పంపరి రామస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సంఘం చైర్మన్ రామచందర్, ఉపాధ్యక్షులు దేవయ్య, గంగాధర్, చంద్రశేఖర్, రాజశేఖర్, రాజేష్, శాంతి, కిరణ్ పాల్గొన్నారు.

రామానందతీర్థ మెమోరియల్ భవన్‌లో...

బేగంపేట జనవరి 26,ప్రభాతవార్త : ఎంతో మంది మహాను భావుల ప్రాణత్యాగం ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. 76వ రిపబ్లిక్ డే సందర్భంగా బేగంపేట బ్రాహ్మణవాడీ స్వామి రామానందతీర్థ మెమోరియల్ భవనంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీ.వీ.గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీ.వీ.ప్రభాకరరావు, క్రీడ లలో విజయం సాధించిన స్వామి రామానంద మెమోరి యల్ మోడల్ స్కూలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అంద జేసారు.కార్యక్రమంలో సురభి సోలార్ డైరక్టర్ శేఖర్ మారం రాజు, స్వామి రామానంద మెమోరియల్ మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ వాసుకి, మేనేజర్ అరుణశ్రీ పాల్గొన్నారు.

బేగంపేట డివిజన్‌లో...

బేగంపేట జనవరి 26,ప్రభాతవార్త : 76వ రిపబ్లిక్ డే వేడుకలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి, బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి, నరేందర్, శేఖర్,ఆరీఫ్, అఖిల్, రఘునందన్‌రావు, నసీమ్‌బాను పాల్గొన్నారు.

ఉప్పల్ సర్కిల్‌లో...

ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉప్పల్ మున్సి పల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిసి అంజనేయులు, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బన్నాల గీత ప్రవీణ్, బండారు శ్రీవాణి పలువురు పార్టీల నేతలు అధికారులు పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఉప్పల్ రెవెన్యూ కార్యాలయంవద్ద తహసీల్దార్ వాణిరెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎసిపి చక్రపాణి, ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాసరావు,సిఐ లక్ష్మీమాధవి జెండాలను ఆవిష్కరించారు. చిలుకానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, ఉప్పల్ డివిజన్‌లో కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్‌రెడ్డి, రామంతాపూర్ డివిజన్ లో కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావ్, హబ్సిగూడ లో కార్పొరేటర్ కక్కిరేణి చేతన, లక్ష్మారెడ్డికాలనీలో కాలనీ అధ్యక్షుడు మేకల హనుమంతరెడ్డి, హబ్సిగూడలో కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న పలుప్రాంతాల్లో జాతీయ జెండాలు అవిష్కరిం చారు. అదే విధంగా ఉప్పల్ టిడిపి కార్యాలయం వద్ద టిడిపి మల్కాజిగిరి ఇంచార్జీ కందికంటి అశోక్‌కుమార్ గౌడ్, ఉప్పల్ భారత్ యూత్ క్లబ్ వద్ద మేకల శివారెడ్డి, అధ్య క్షుడు బజారు అర్జున్‌గౌడ్ జెండా ఆవిష్కరించారు. అదే విధంగా బిజెపి డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ఎస్ ప్రభాకర్, సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మన్, నాయకులు గొరిగె కృష్ణ, జి.శ్రీనివాస శర్మ, యు. బి.చారి, రావుల బాలకృష్ణగౌడ్, డి.బాలచం దర్, మేకల శిల్పారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మి మాధవి, ఎస్ఐ చిరంజీవి, రఘు, శివకుమార్, పలువురు జర్నలిస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో...

రామంతాపూర్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో సుప్ర యూత్ వింగ్ అధ్యక్షుడు, టిఆర్ఎస్ నేత గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిశ్కరించారు.కార్యక్రమంలో సు ప్ర యూత్ వింగ్ నాయకులు పి.హనుమంతరావు, రాంబాబు, గడ్డం నరసింహా, రవి, మేడి రాజ్‌కుమార్, రఘు, వెంకట్, రంజిత్‌సింగ్, ఇమ్రాన్, వినోద్, చరణ్ పాల్గొన్నారు.

హబ్సిగూడలో...

హబ్సిగూడ వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ కక్కిరేణి చేతన పలువురు బిజెపి నేతలతో కలిసి జాతీయ జెండా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు కమిటి సభ్యులు, పార్టీ నేతలు గణతంత్ర దినో త్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నేత కాలేరు జైనవీన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

చిలుకానగర్‌లో..

చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిలుకా నగర్ చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొ రేటర్ బన్నాల గీత ప్రవీణ్, నేతలు పిట్టల నరేష్, ఆకిటి బాల్‌రెడ్డి, జెల్లిమోహన్, నెర్రం భాస్కర్‌గౌడ్, గుడి మధు సూదన్‌రెడ్డి తదితరులు పలు కాలనీలో జాతీయ జెండా అవిశ్కరించారు. చిలుకానగర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నేత పిట్టల నరేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు తదితరులు జెండా అవిశ్కరించారు.

పాతనగరంలో...

చార్మినార్, జనవరి 26 ప్రభాతవార్త : పాతనగరం లోని పలు ప్రాంతాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల ముప్పన్నెల జెండా రెపరెపలాడింది. మదీనా సమీపం లోని మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ క్యాప్ట్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారి,ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. కాగా ఎంపి ఓవైసీ మదీనా, మొగల్‌పురాతో పాటు పలు ప్రాంతాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవాలలోపాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అగర్వాల్ శిక్షా సమితిలో...

గణతంత్ర దినోత్సవ వేడుకలు చార్‌కమాన్‌లోని అగ ర్వాల్ శిక్షాసమితి ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణ తంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో అగర్వాల్ శిక్షా సమితి కార్యదర్శి సి.ఎ. నవీన్ కుమార్ అగర్వాల్,శిక్షా సమితి ప్రతినిధులు డాక్టర్ శ్యామ్ సుందర్ అగర్వాల్,డాక్టర్ మోహన్ గుప్తా,మనీష్ కుమార్ అగర్వాల్ ,ఎన్‌బి కళాశాల ప్రిన్సిపాల్ బాబు రావు, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమేష్ కుమార్, అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎంపి, ఐఎన్‌టియుసి జాతీయ సంజీవరెడ్డి

విఎస్టీ కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం
మాజీ ఎంపి, ఐఎన్‌టియుసి జాతీయ సంజీవరెడ్డి

చిక్కడపల్లి, జనవరి 26 ప్రభాతవార్త: విఎస్‌టి కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని వి ఎస్ టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ, జి సంజీవరెడ్డి అన్నారు, బాగ్‌లింగంపల్లి విఎస్‌టి యూనియన్ కార్యాలయంపై 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం యూనియన్ కేంద్ర కార్యాలయంలో సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాయకులు కె రాజు, శ్రీనివాస్ యాదవ్, ఎల్ ఎల్ డి పాల్, నగేష్, కృష్ణారెడ్డి,ఏంటి సి నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. విఎస్‌టి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

మేయర్ పారిజాతకు ఘన సన్మానం

సరూర్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త: గత ఐదు సంవత్సరాలుగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసి మేయర్‌గా పదవీ కాలం పూర్తి చేసుకున్న చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిని ఆదివారం కార్పొరేష

మువ్వన్నెల జెండా రెపరెపలు

నలందాలో అంబాసిడర్ డాక్టర్ దీపక్ పోహ్రా ఆవిష్కరణ ప్రసంగం

యూసుఫ్‌గూడ, జనవరి 26 (ప్రభాతవార్త): నలందా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, వెంగల్‌రావునగర్, ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రముఖ అంబాసిడర్ డాక్టర్ దీపక్ పోహ్రాని ఆతిథ్యంగా ఆహ్వానించటం గర్వ కారణంగా భావించింది. అంతర్జాతీయ స్థాయిలో అనుభవజ్ఞుడైన డాక్టర్ పోహ్రా, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో మాట్లాడుతూ, తమ ప్రేర ణాత్మక సందేశాలతో అందరికీ మరపురాని అనుభూతి కలిగించారు. తన ప్రసంగంలో, డాక్టర్ పోహ్రా జాంబవన్ ఎఫెక్ట్ గురించి వివరించారు. భార తీయ పురాణాల నుండి ప్రేరణ పొందుతూ, ప్రతి ఒక్కరూ తమ లోపల ఉన్న శక్తిని గుర్తించుకోవాలనే అంశాన్ని అభివృద్ధి చేశారు. భారతదేశం కేవలం అభివృద్ధి చెందడమే కాక, అంతర్జాతీయంగా నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నట్లు గర్వంగా వెల్లడించారు. ఈ ఉజ్జీవభరిత సందేశంతో యువతకు భవిష్యత్తు బాధ్యతను అందజేయాలని సూచించారు.డాక్టర్ పోహ్రా విద్యార్థులను "గర్వంగా భారత సంతానులు" అంటూ ఉద్దేశించి దేశభక్తి మరియు బాధ్యతభావాలను నింపారు. అందులో భాగంగా, నలందా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ యొక్క నినాదం" కేవలం స్కూల్ నినాదంగా కాక, గ్లోబల్ నినాదంగా ప్రపంచానికి మార్గనిర్దేశం చేయాలని ప్రశంసిం చారు. ఇది సాధన, నాయకత్వం, మరియు గొప్పతనానికి ప్రతీకగా ఉండా లన్నారు. భారతదేశం వివిధ రంగాలలో సాధిస్తున్న ప్రగతిని ప్రస్తావిస్తూ, దేశ భవిష్యత్తు యువత ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం డాక్టర్ పోహ్రా గారి మార్గనిర్దేశక సందేశానికి ధన్యవాదాలతో ముగిసింది. దేశానికి సేవ చేయగల నాయకులను తీర్చిదిద్దడంలో నాలందా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఇలాంటి స్ఫూర్తిదాయకమైన సమావేశాలకు కట్టుబడి ఉంటాయి.

మంద కృష్ణకు పద్మశ్రీ ప్రదానం కంటే ముందే

ఎస్సీ వర్గీకరణ పూర్తిచేయాలి

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : మూడు దశాబ్దాలుగా మాదిగలకు ఎస్సీ వర్గీకరణ కోసం, సామాజిక న్యాయ పోరాట సాధనతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి ఉద్యమాన్ని ముందుకు నడిపించారని లేబర్ పార్టీ వ్యవస్థాపకుడు పారిచర్ల జయశీలరావు అన్నారు. 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా సాక్షాత్తు ప్రధాన మంత్రి మోడీ స్వయంగా హాజరై మంద కృష్ణమాదిగ పోరాటానికి సంఘీభావం తెలియచేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు కూడా వర్గీకరణకు తీర్పు వచ్చిందన్నారు. ప్రభుత్వాలు ప్రజలను వోదార్చే దిశలో కాకుండా న్యాయము కల్పించే విధంగా చర్యలు తీసికోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంద కృష్ణ మాదికకు పద్మశ్రీ ప్రదానం కంటే ముందే ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తి చేయాలని కోరారు.

పంజాగుట్ట చౌరస్తాలో ప్రతిష్టించే అంబేద్కర్ విగ్రహాన్ని

ఏప్రిల్ 14న అంబర్‌పేట చౌరస్తాలో ఆవిష్కరణ: వివిహెచ్

అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ఠవనులను ప్రారంభిస్తున్న వి.హనుమంతరావు

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త : అంబర్‌పేట చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహా ప్రతిష్ఠపనకు మాజీ ఎంపి వి.హనుమంతరావు భూమి పూజ నిర్వహించారు. గతంలో పంజాగుట్ట చౌరస్తాలో నెలకొల్పా ల్సిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎట్టకేలకు అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలో నెలకొల్పాలని నిర్ణయించారు. ఈమేరకు ఆదివారం వి.హనుమంతరావు తన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరుగు,పారతో చదునుచేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్పేట్ చౌరస్తాలో ఏప్రిల్ 14న విగ్రహ ఆవిష్కరణ చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్, కృష్ణగౌడ్, రావుల సుధాకర్, కుంకుమ రాజేశ్వరరావు, ఈడెల్లి ప్రభాకర్, కోటం అనిల్, బాలరాజ్, నరేందర్, శ్రీహరి, ప్రదీప్, శ్రవణ్ కుమార్, రాకేష్, కుంకుమ మన్మోహన్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ కానిస్టేబుల్‌లకు నూతన లోగోలు

కానిస్టేబుల్‌కు లోగో పెడుతున్న ఆర్టీవో అమర్‌నాథ్

ఎల్.బి.నగర్, జనవరి 26 ప్రభాతవార్త: రాష్ట్ర రవాణా శాఖ రూపొందిం చిన నూతన లోగోలను ఆర్టిఏ కార్యాలయాలలో విధులు నిర్వహించే కాని స్టేబుల్‌లకు ఆర్టీవో అమర్‌నాథ్ అందజేశారు. గత డిసెంబర్ నెలలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ నూతన లోగోలను 26 జనవరి సందర్భంగా నాగోలు ఆర్టిఏ కార్యాల యంలో కానిస్టేబుల్, ఇతర రవాణా శాఖ సిబ్బందికి ప్రధానం చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నూతన లోగోతో రవాణాశాఖ అధికారులు,సిబ్బందికి 76వ గణతంత్రం దినోత్సవం కార్యక్రమం లో పాల్గొని అందజేయడం జరిగిందని ఆర్టీవో అమర్‌నాథ్ తెలిపారు.

ముగిసిన శ్రీసర్వసౌభాగ్య దేవిత్రయ గీతా జ్ఞానయజ్ఞం

సైదాబాద్, జనవరి 26 ప్రభాతవార్త: లోక కళ్యాణార్థం శాంతి భారతి పురస్కార గ్రహీత, దుర్గాదేవి ఉపాసకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కర్మన్‌ఘాట్‌లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న శ్రీ సర్వసౌభాగ్య దేవి త్రయ గీతా జ్ఞాన యజ్ఞం ఆదివారంతో ముగిసింది. ఆదివారం ఉదయం యాగశాల ప్రవేశం, శ్రీ మహాగణాధిపతి పూజ, గోపూజ, మండపాధిష్ఠిత దేవతా ప్రాతకాల పూజా దులు, మహారుద్రాభిషేకము, బిల్వార్చన, శ్రీ కనకదుర్గ అమ్మవారికి అష్టా దశ ద్రవ్యములతో విశేషాభిషేకము, దుర్గ సహస్రనామ, రుద్రస్వాహాకార హోమాలు, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. యజ్ఞ ముగింపు కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరంనడిసిపి సునిత రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూరిశెట్టి సంహయ్య, శ్రీనివాస్ గుప్తా, సురేష్ గుప్తా, శశిధర్ గుప్తాల సహకారంతో మురుకుంట్ల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సర్వసౌభాగ్య దేవి త్రయ గీతా జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ గుప్తా, వివిజి పౌండర్ చైర్మన్ రాజు, మొగుళ్లపల్లి ఉపేందర్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ఊరె లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నార్సింగి, జనవరి 26 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గండిపేట్ మండలంలోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలు, కార్యాలయాలపై త్రివర్ణపతాకం రెపరెపలాడింది. గండిపేట మండల పరిధిలోని నార్సింగి, హైదర్షాకోట్, కోకాపేట్, వట్టినాగులపల్లి, ఖానాపూర్, గండిపేట్, మణి కొండ, పుప్పాలగూడ, బండ్లగూడ, కిస్మత్‌పూర్, పీరం చెరువు, గంధంగూడ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ కార్యా లయాలు, పాఠశాలలు త్రివర్ణ జెండాలతో కళకళలా డాయి. గండిపేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర వేడుకలను కన్నుల పండువగా నిర్వహించుకు న్నారు. వివిధ పార్టీల నాయకులు తమ పార్టీ కార్యా లయాల వద్ద పతాకావిష్కరణగావించారు.

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో...

బండ్లగూడజాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో కమిషనర్ శరత్‌చంద్ర, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లతో కలిసి మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్ మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. అలాగే మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు పద్మావతి పావయ్యాదవ్, శ్రీలతసురేష్‌గౌడ్, మాలతీ నాగరాజు, సాగర్‌గౌడ్, తలారి చంద్రశేఖర్, తలారి పద్మా పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పుష్ప శ్రీనివాస్‌రెడ్డిలు సైతం తమ తమ డివిజన్లలో పతాకావిష్కరణ చేశారు. హైదర్షాకోట్ సహకార సంఘం వద్ద చైర్మన్ రాందాస్ ముదిరాజ్, కస్తూర్బాగాంధీ ట్రస్టులో ఇంచార్జి పద్మావతి జెండా ఎగురవేశారు.

నార్సింగిలో : నార్సింగి మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్‌బాబు, కౌన్సిలర్లు ఉషారాణి, అరుణజ్యోతి, శివారెడ్డి, దుర్గేష్ యాద్, లంకల పద్మ, పత్తి శ్రీకాంత్‌తో కలిసి చైర్‌పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్ జాతీయజెండాను ఎగురవేశారు. అనం తరం ప్రభుత్వ పాఠశాలతోపాటు పలు కాలనీలు, మంచి రేవుల, నార్సింగి తదితరప్రాంతాలలో మువ్వన్నెల జెండా లను ఆవిష్కరించారు. అలాగే నార్సింగి మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ వేణుగౌడ్, నార్సింగి సహకార సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ టి.కృష్ణ, గండిపేట్ మండల కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి,

మణికొండలో : మణికొండ మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్, డిప్యూటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డిలతో కలిసి చైర్మన్ నరేందర్ ముదిరాజ్ జెండాను ఎగురవేశారు. అలాగే కెపిఆర్ కాలనీలో రామ కృష్ణారెడ్డి పతాకావిష్కరణ చేశారు. జెండా పండగను పురస్కరించుకొని నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.

నాచారంలో...

నాచారం,జనవరి 26 ప్రభాతవార్త : నాచారం డివిజన్‌లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జెండా పండుగ వేడేకల్లో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా కార్పొరేటర్ పలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు, కుల సంఘాలు, కార్మిక సంఘాలు వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు.

భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో...

నాచారం, జనవరి 26 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై ఉందని బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్‌రావు పేర్కొన్నారు. నాచారంలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు మల్లెల నర్సింగ్‌రావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, కొరపాక అంజి, బాల్‌రాజ్, సంతోష్, రాజు తదితరులు పాల్గొగన్నారు.

మహనీయులను స్మరించుకోవాలి :డిప్యూటీ మేయర్

తార్నాక, జనవరి 26 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవం సందర్భంగా తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీమోతశోభన్ రెడ్డి ఆవిష్కరించారు.వారితోపాటు స్థానిక కాలనీవాసులు, జిహెచ్ఎంసి స్వచ్ఛత సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వంజరి సంఘం ఆధ్వర్యంలో...

తార్నాక, జనవరి 26 ప్రభాతవార్త : తార్నాకలోని తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సంఘం ప్రధాన కార్యా దర్శి కాందారి వెంకటేశం జాతీయ జెండాను ఆవిష్క రించారు. సంఘ పూర్వీకుల శిలాఫలాకాలు ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ బాబాఆవిష్కరించారు, ముఖ్య సలహా దారులు సాల్వేరు ముతయ్య, కాలేరు సురేందర్, కాలేరు విశ్వనాదం,మైసరి మానిక్‌ప్రభు, బానుక ఆంజనేయులు, కరిపే ప్రవీణ్ దేనిక అనీల్, పటేరి రాజుతో పాటు పలువురు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో...

సరూర్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గంలో ఆది వారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బాలా పూర్ మండలం కిందకు వచ్చే బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీల్లో జాతీయ జెండా లను ఎగురవేశారు. బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం లో తహశీల్దార్ ఇందిరాదేవి, బడంగ్‌పేట్ కార్పొ రేషన్ కార్యాలయంలో కమీషనర్ సరస్వతి, మీర్‌పేట్ కార్పొ రేషన్ కార్యాలయం వద్ద కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో కమీషనర్ బలరాం, మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు, బాలాపూర్ పిఎస్‌లో ఇన్స్‌పెక్టర్ సుధా కర్‌లు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కార్పొరేషన్ లోని 31వడివిజన్‌లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

భాగ్యనగర్ సొసైటీ వద్ద...

నాదర్‌గుల్‌లో రైతులకు సంబంధించిన భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి డైరెక్టర్లు, రైతులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బంగారు బాబు, డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లారెడ్డి, తోట ప్రతాప్‌రెడ్డి, యెల్చల సుదర్శన్‌రెడ్డి, తిరుపతి గిరిరాజ్, పెద్దబావి మోహన్‌రెడ్డి, చిగిరింత శ్రీరాంరెడ్డి, సొసైటీ సెక్రటరీ పిండి నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో...

మీర్‌పేట్ నందిహిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ వరుణ్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మణికొండలో త్రివర్ణపతకాన్ని ఆవిష్కరిస్తున్న రామకృష్ణారెడ్డి

నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో...

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద...

హైదర్షాకోట్‌లో...

పోలీసులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

బాలానగర్ డిసిపి సురేశ్‌కుమార్

కుత్బుల్లాపూర్, జనవరి 26 ప్రభాతవార్త : మానసిక, శారీరక దారు ఢ్యానికి, సమాజ అభ్యున్నతికి ప్రతిఒక్కరు నిరంతరం శ్రమించాలని బాలా నగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ అన్నారు. ఆదివారం జీడి మెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన గేమ్స్ ఆండ్ స్పోర్ట్స్ డ్యూటీ మీట్ లో విజయం సాధించిన పోలీసు సిబ్బందికి మెమెంటోలను అందజేశారు. ఈసందర్భంగా బాలానగర్ ఎసిపి హనుమంతరావు, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ ఆధ్వర్యంలో జరిగిన డ్యూటీమీట్‌లో ఆయన మాట్లాడారు. విధి నిర్వహణలో నైపుణ్యం పెంపొందించుకోవాలంటే నిరంతరం శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేకశ్రద్ద కనబర్చాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి:పవన్

ఎల్.బి.నగర్, జనవరి 26 ప్రభాతవార్త:

ఉచిత వైద్యశిబిరాలను కాలనీ వాసిలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయి కోటి పవన్‌కుమార్ సూచించారు. కొత్తపేట డివిజన్ శ్రీరామలింగేశ్వరకాలనీ సంక్షేమ సంఘం భవనం వద్ద ఆదివారం నాగోలు సుప్రజ ఆసుపత్రి డీజీఎం ఏవి.రావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించగా ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వా హకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, సత్యనారాయణ, మహేందర్‌యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

జలమండలిలో గణతంత్ర వేడుకలు

హైదరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త :

జలమండలిలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ వేడుకలకు ఎండి అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఈడి మయాంక్ మిట్టల్, ఈఎన్‌సి, రెవెన్యూ డైరెక్టర్ వివిఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ఆపరేషన్స్ డైరెక్టర్-1 అమరేందర్ రెడ్డి, సిజిఎంలు, జిఎంలు, ఉద్యోగులు, అధికారులు, వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబుయాదవ్, యూనియన్ల ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో...

ముషీరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్‌హెచ్ఓ డి.రాజు జెండా ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్

ఐటి కారిడార్‌లో విశేష ఆధరణ

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 26 ప్రభాతవార్త

హైదరాబాద్ సాహిత్యాన్ని ఐటి ఉద్యోగులు, యువతకు దగ్గర చేసే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాలు సాహితి ప్రియులను ఆలరించాయి. మాదాపూర్ ఐటి కారిడార్ పరిధిలోని సత్వా నాలెజ్జ్ సిటీలో కొనసాగిన ఈ ఉత్సవాలు ఈనెల 24వ తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభించిన నాటి నుంచి మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు పుస్తక ప్రియులను, సాహితీ ప్రేమికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పుస్తకాలు, రచయితలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి పాఠకులకు దగ్గర చేసే విధంగా ఈ సాహిత్య ఉత్సవాలను ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాల్లో భాగంగా పలు పుస్తకాలను ఆవిష్కరించడంతో పాటు అంతరించిపోతున్న బాషలను రక్షించే విధంగా పుస్తకాలను అందు బాటులో ఉంచారు. పర్యావరణ పరిరక్షణ, శాస్త్ర, సాంకేతిక రంగం పై సామాన్యులకు సైతం అర్థం అయ్యే విధంగా రూపొందించిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. గత 14 సంవత్సరాలుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఐటి కారిడార్ ప్రాంత వాసులకు సాహిత్య ఉత్సవాలను దగ్గర చేసేందుకు ఈ సంవత్సరం మాదాపూర్‌లోని సత్వా నాలెజ్జ్ సిటీలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన పుస్తక ప్రేమికులను ఎంతో ఆకట్టుకుంది. అంతరించిపోతున్న బాషలు, పర్యావరణంలో రోజురోజుకు చోటుచేసుకుంటున్న మార్పులు, శాస్త్ర సాంకేతిక రంగాలపై మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించారు.

నేటి యువతకు శాస్త్ర సాంకేతిక రంగం అర్థం అయ్యే విధంగా ఈ ఉత్సవాల్లో సభలు, సమావేశాలు నిర్వహించారు. సాధారణ పుస్తక ప్రదర్శన మాదిరి కాకుండా సదరు పుస్తకాల్లో ఉండే అంశాలను పరిచయం చేసే కార్యక్రమాలు ఇక్కడ ఏర్పాటు చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. అన్ని రంగాల్లోని విషయాల ఆధారంగా రూపొందించిన పుస్తకాలను ఇక్కడ అందుబాటులో ఉంచ డంతో హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌ను సందర్శించేందుకు ఔత్సా హికులు మక్కువ చూపారు. పర్యావరణ ప్రేమికులకు వ క్ష శాస్త్రంపై రూపొందించిన పుస్తకాలు, సాహితీ ప్రియులకు సాహిత్య పుస్తకాలు ఎంతో ఆకర్షించాయి. ఉత్సవాల్లో భాగంగా ఈ సంవత్సరం అంతరించిపోతున్న బాషలు, వాతావరణ మార్పులు, రోజువారి జీవితంలో శాస్త్ర సాంకేతిక పాత్రపై ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నెక్లెస్‌రోడ్డులో భారత్‌మాత మహా హారతిలో సాంస్కృతిక దృశ్యం

బడంగ్‌పేట్‌లో జాతీయ జెండా ఎగురవేసిన కమీషనర్ సరస్వతి

ఘనంగా కుల నిర్మూలన సంఘం 53వ వార్షికోత్సవం

ముషీరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త: కుల నిర్మూలన సంఘం 53వ వార్షికోత్సం ఆదివారం ఇందిరాపార్కులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హైకోర్టు జస్టిస్ డాక్టర్ గరిజాల రాధారాణి మాట్లాడుతూ ప్రస్తుత సమా జంలో కులాన్ని పట్టించుకోవల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కులాంతర, మతాంతర వివాహాలు మెరుగైన సమాజం కోసం ఎంతో అవసరమన్నారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారి పిల్లలు అత్యంత నైపుణ్యవంతమైన జెనిటిక్స్‌తో సమాజంలో రాణిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న దంపతులనుశాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కమీషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, మూడనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్, కుల నిర్మూలన సంఘం అధ్యక్షులు ఎండి వహీద్, ఉపాధ్యక్షులు వై. జ్యోతి, సయ్యద్ యూసఫ్‌బీ, డి.జగదీశం, డాక్టర్ లయన్ ఈ.సూర్యనారాయణ, డి.ఎల్.కృష్ణచంద్ పాల్గొన్నారు.

రాజకీయ భాగస్వామ్యానికి ఐక్యంగా పనిచేయాలి

రాష్ట్ర రవాణా, బీసీ సక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ముషీరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:

రాజకీయ భాగస్వామ్యంకై బలహీన వర్గాలు ఐక్యంగా పనిచేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ సూచిం చారు. ఆదివారం ఇందిరాపార్కులో ముషీరా బాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం రాజకీయ చైతన్య వేదిక సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేత వృత్తిని ఆధారంగా చేసుకునే నేతన్నలంతా ఐక్యంగా ఉండాలన్నారు. గీత, నేత కలిస